క్లుప్తంగా

వేడుకగా శ్రీగోదా రంగనాథ స్వామి కల్యాణోత్సవం



కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్: తెలంగాణ బ్రాహ్మణ శ్రీ వైష్ణవ సేవా సమితి అధ్యక్షుడు కాండూరి నరేంద్ర చార్య ఆధ్వర్యంలో గురువారం శ్రీగోదా రంగ నాథస్వామి కల్యాణం జరిగింది. ఆధ్యాత్మిక గురువులు, పీఠాధిపతులు త్రిదండి రామానుజ జీయర్‌స్వామి, జగదీష్ మఠం, త్రిదండడి శఠగోప రామానుజ జీయర్‌స్వామి, తమిళనాడు పీఠం శ్రీరంగంలు విచ్చేసి భక్తు లను అనుగ్రహ భాషణాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధ వరం కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదా రులు కేవీ రమణాచార్యులు, ఐడీసీ చైర్మన్ వేణుగోపాలాచార్యులు, మాజీ ఎమ్మెల్యే కూనం శ్రీశైలంగౌడ్, మాజీ ఎమ్మెల్సీ రాంచం దర్‌రావు, కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

హెల్పింగ్ సొసైటీ సేవలు అభినందనీయం



కిట్లను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ సబిహా బేగం, సంస్థ ప్రతినిధులు

మోతీనగర్: రాధాకృష్ణ నగర్‌లో సెయింట్ ఐజాక్ స్కూలులో హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యం లో గురువారం దుప్పట్లు, చెప్పులు, నిత్యావస రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన అల్లాపూర్ కార్పొరేటర్ సబిహా బేగం మాట్లాడారు. సెయింట్ ఐజాక్ స్కూలు, హెల్పింగ్ సొసైటీ ఇలాంటి సేవా కార్యక్ర మాలు చేయడం అభినందనీమని అన్నారు. ఐజాక్ స్కూలులో చదివి హెల్పింగ్ సొసైటీ ఫౌండేషన్ స్థాపించిన సుశీల్‌కు, ఐజాక్ టీం సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐలయ్య, వీరారెడ్డి, ఎన్. సత్యం, జ్ఞానేశ్వర్, జగన్, సంజయ్‌రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

15వేల మందికి కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశాం

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి: కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 80 మంది షాదీముబారక్, కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు ఎమ్మెల్యే మాధ వరం కృష్ణారావు గురువారం కార్పొరేటర్లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీ ఆర్ ఒక వైపు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రం గాల్లో అభివృద్ధి పరుస్తోందన్నారు. అంతే కాకుండా నిరుపేదలకు సంక్షేమ పథకాలు అం దించడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టారని పేర్కొన్నారు. ఇప్ప టికే కూకట్‌పల్లి నియోజకవర్గంలో 15వేల మందికి పైగా కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశామన్నారు. అనంతరం లబ్ధిదారులకు భో జన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్‌లు ముద్దం నరసింహయా దవ్, ఆవుల రవీందర్‌రెడ్డి, మహేశ్వరి శ్రీహరి, పండాల సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులను గౌరవ భావంతో చూడాలి



బాలానగర్: చిన్ననాటి స్నేహితుల వల్లే ఒక రికొకరు సహాయ సహకారాలు అందించుకుం టూ పలువురు సీనియర్ సిటిజన్స్ ఉత్సాహం గా పాల్గొనటాన్ని అభినందిస్తున్నానని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. గురువారం బాలానగర్‌లోని తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేదలైన వృద్ధులకు నెలకు సరి పడా సరుకులను స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డితో కలిసి అందజేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వృద్ధాప్యం అనేది బాల్యం లాంటిదన్నారు. కుటుంబస భ్యులు వృద్ధులను గౌరవ భావంతో చూడాల న్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. రామచంద్రయ్య, అసోసియేషన్ సభ్యులు పి. దయానంద్, సత్య నారాయణ, పీఎస్ రావు, నాయకులు దారం వెంకటేశం గుప్తా, రవీందర్, సూరి, రత్నం, సుజాత, దేవేందర్, నాగేందర్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వివేక్‌నగర్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో బాలాజీనగర్ కార్పొరేటర్ పగుడాల శిరీష, మాజీ కార్పొరేటర్ బాబూరావు



స్వామి వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు పన్నాల హరీష్‌రెడ్డి, డా. కె.నరేష్



పంచశీల పాఠశాలలో నివాళుర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



హస్మత్‌పేటలో వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మేడ్చల్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఎనుగుల తిరుపతి

నిత్య చైతన్య స్ఫూర్తిప్రదాత స్వామి వివేకానంద



స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో పాల్గొన్న గజ్జల యోగానంద్, ఏకాంత్‌గౌడ్, విద్యాకల్పన

❖ ఘనంగా స్వామి వివేకానంద జయంతి ❖ జోన్ వ్యాప్తంగా నేషనల్ యూత్ డే వేడుకలు

దేశప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన స్వామి వివేకానంద జయంతి గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వివేకానంద విగ్రహాలు, చిత్రపటాలకు విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సనాతన భారతీయ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన తత్త్వవేత్త అని పలు వురు కొనియాడారు. అదే విధంగా స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా 'నేషనల్ యూత్ డే'ను ఘనంగా నిర్వహించారు. యువతకు నిత్య చైతన్య స్ఫూర్తిప్రదాత అని స్వామి వివేకానందను అభివర్ణించారు. స్వామి వివేకానంద భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ నలుదిశలా చాటిన మహోన్నత మూర్తి అని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. పాశ్చాత్య దేశాల్లోనూ తన గురువు రామకృష్ణ పరమహంస పేరు మీదుగా రామకృష్ణ మిషన్ స్థాపించి ఎందరినో విద్యావంతులను చేశారని కొనియాడారు.

– కూకట్‌పల్లి జోన్ బృందం

పీఎన్‌ఎం హైస్కూల్‌లో జయంతి ఉత్సవాలు





వివేకానంద స్వామి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న పాలసాని మురళీధర్‌రావు, అధ్యక్షుడు సీహెచ్. హనుమంతరావు, అశ్విని సుబ్బారావు, తదితరులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని పీఎన్‌ఎం హై స్కూల్‌లో వివేకానంద జయంతి ఉత్సవాలు గురు వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షయ పాత్ర తరపున ఇస్కాన్ వారికి రూ.లక్ష, ఆల్విన్‌కాలనీలోని సరస్వతి శిశుమందిర్‌కు రూ.2.50 లక్షలు, వికలాంగ కేంద్రానికి రూ.లక్ష, సందీపని ఆశ్రమానికి రూ.50వేలు, శ్రీదేవి శంకర ఫౌండేషన్ వారికి రూ.1.50లక్షలు, శివానంద రిహాబిలిటేషన్ సెంటర్‌కు రూ.లక్ష, కేపీ హెచ్‌బీలోని సరస్వతి శిశుమందిర్‌కు రూ.50వేలు మొత్తం రూ.8లక్షలను అందజేశారు. ఈ కార్యక్ర మంలో పాలసాని మురళీధర్‌రావు, అధ్యక్షుడు సీహెచ్. హనుమంతరావు, అశ్విని సుబ్బారావు, సీహెచ్.రాజేశ్వరరావు, ఎ.సాలవేందర్‌రావు, ఎ.వెంకట్‌రావు, సూరజ్‌ప్రభ, ఎం.ప్రసాద్‌రావు, స్కూల్ ప్రిన్సిపాల్ సుధా, మేనేజర్ వెంకట్‌రెడ్డి, అక్షయపాత్ర, ఇస్కాన్, శివానంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ రోజాదేవి రంగారావు



శ్రీవివేకానందనగర్ కాలనీలో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకుడు పన్నాల హరీష్ చంద్రారెడ్డి



పీఆర్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ మహేందర్



జయంతి వేడుకల్లో పాల్గొన్న మహానుభావుల జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు కట్టా నరసింగరావు



కూకట్‌పల్లిలో నివాళులర్పిస్తున్న మాధవరం కాంతారావు, బీజేపీ నాయకులు



నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, సూర్యరావు



జయంతి వేడుకల్లో పాల్గొన్న కూకట్‌పల్లి జెడ్పీ హెచ్‌ఎస్ విద్యార్థులు, ఉపాధ్యాయులు



వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్‌యూపీపీ-టీ అధ్యక్షుడు వీఎస్ఎస్‌సీఎస్ శర్మ

కంటి వెలుగు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి

- కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ వి.మమత



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్‌సీ వి.మమత తదితరులు

కూకట్‌పల్లి: కంటి వెలుగు కార్యక్రమంపై కూకట్ పల్లి జోనల్ కమిషనర్ వి.మమత గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వార్డుల వారీగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాల్లో అవసరమైన ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు, స్విచ్‌లు ఏర్పాటు చేయాలని ఎలక్ట్రికల్ విభాగం అధికారులను ఆదేశించారు. కంటి వెలుగు అన్ని సెంటర్లలో ఎంటమాలజీ అధికారులు దోమల నివారణకు ఫాగింగ్, యాంటి లార్వా నిర్వహిం చాలని ఆదేశించారు. కంటి వెలుగు కేంద్రాలను ప్రతి రోజు శుభ్రం చేయాలని, పరిశుభ్రంగా ఉం డేలా చర్యలు తీసుకోవాలని డీసీలను ఆదేశించారు.

- టేబుల్లు, కుర్చీలు తగినన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో టెంట్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కంటి వెలుగు పరీక్షా కేంద్రాల్లో రోజు వారి టార్గెట్ ప్రకారం కం టి వెలుగు పరీక్షలకు స్థానికులందరిని సమీకరిం చాలని సూచించారు. వారికి ఇబ్బంది లేకుండా ముందుగానే తేదీ, సమయం కేటాయించాలని డీపీఓలందరిని ఆదేశించామన్నారు.
- ఉపకమిషనర్లు వార్వారి సర్కిళ్లలో కంటి వెలుగు కేంద్రాలను క్షేత్రస్థాయిలో ముందుగానే పరిశీలిం చి అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా చూసుకో వాలన్నారు. తాగునీరు, టాయిలెట్లు వంటి వసతులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావే శంలో అధికారులు ఎస్ఈ చిన్నారెడి, డీసీలు రవి కుమార్, రవీందర్‌కుమార్, మంగతాయారు, ప్రశాంతి, నాగవేణి, ఈఈలు సత్యనారాయణ, గోవర్ధన్, కృష్ణ చైతన్య, రాజు, ఎలక్ట్రికల్ ఏఈ స్వప్న, డీపీఓలు, ఎంటమాలజీ విభాగం అధికారులు పాల్గొన్నారు.

కంటి వెలుగు ప్రాంతాలు...

కేపీహెచ్‌బీకాలనీ రమ్యా గ్రౌండ్స్ వద్ద వార్డు కార్యా లయం, కేపీహెచ్‌బీ కాలనీ 4వ ఫేజులోని మల్టీప ర్పస్ ఫంక్షన్‌హాలు, బాలాజీనగర్ వార్డు కార్యాల యం, అల్లాపూర్ రాజీవ్‌గాంధీ నగర్ కమ్యూనిటీ హాల్, మూసాపేట వార్డు కార్యాలయం, ఫతేనగర్ భగత్‌సింగ్ పార్కు కమ్యూనిటీహాలులో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తారు.

విషప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- జేఎన్‌టీయూహెచ్ విద్యార్థులు



జేఎన్‌టీయూహెచ్ ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్‌కు వినతి పత్రం అందజేస్తున్న విద్యార్థులు, నాయకులు

కేపీహెచ్‌బీకాలనీ: టీఎస్ ఎంసెట్–2023, టీఎస్–పీ జీఈసెట్–2023 కన్వీనర్లుగా ప్రొఫెసర్ బి. డీన్ కుమార్, ప్రొఫెసర్ రవీంద్రారెడ్డిల నియామకాన్ని మద్దతిస్తూ.. వారిని వ్యతిరేకిస్తూ విషప్రచారం చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని విద్యా ర్థులు ధర్నాకు దిగారు. అనంతరం ఇన్‌చార్జి రిజి స్ట్రార్ డా.వేంకటేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు జవ్వాజి దిలీప్ మాట్లాడుతూ... సెట్ పరీక్షలు నిర్వహించే బాధ్యతను ప్రభుత్వం జేఎన్‌టీయూహె చ్‌కి కేటాయించటాన్ని తాము స్వాగతిస్తున్నామని అన్నారు. అట్టడుగు వర్గాలకు చెందిన వారిని నియమించటం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని పేర్కొన్నారు. డీన్ కుమార్‌కు పరీక్షల్లో వివిధ రకాల బాధ్యతలు నిర్వహించారని అదే విధంగా ఆయన కంట్రోలర్‌కు ఉన్న సమయంలో 750 ఇంజినీరింగ్ కళాశాలల, 6లక్షల మంది ఇంజినీరింగ్ విద్యార్థు లకు పరీక్షలు నిర్వహించిన అనుభవం ఉందన్నారు. కానీ కొంత మంది వ్యక్తిగత స్వార్థం కోసం తమ కున్న పనులు పూర్తి చేసుకోవటం కోసం విశ్వవి ద్యాలయం అధికారులను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయటం దుర్మార్గమని, విశ్వ విద్యా లయం ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేయటం సమంజసం కాదన్నారు. అటువంటి విద్రోహ శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశా మన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాయి, వర్షిత్, రేవంత్, రుద్రేశ్వర్‌రావు, శివకృష్ణ, స్పందన, స్లోకిత, వరుణ్, ప్రమోద్, ఆకాష్, అర్జున్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

అక్షర పాఠశాలలో సంక్రాంతి సంబురాలు



కూకట్‌పల్లి: కూకట్‌పల్లి అక్షర పాఠశాల బ్రాంచ్‌లో గురువారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నం టాయి. సంక్రాంతి పండుగ వాతావరణానికి సంబం ధించి అనేక రకాల పూరిళ్లు, ఎడ్ల బండ్లు, రోళ్లు, రోకలు వంటి సాంప్రదాయ పనిముట్లతో పాఠశాలను అలంక రించారు. గంగిరెద్దుల విన్యాసాలు విద్యార్థులను ఆక ట్టుకున్నాయి. పాఠశాలలో విద్యార్థులు అందరూ సం క్రాంతి పండుగ ప్రత్యేకతను కళ్లకు కట్టినట్లు తెలుసుకు న్నారు. అదే విధంగా హరిదాసులు, అన్నమయ్య, రామదాసు, కబీర్‌దాసు వంటి ఆధ్యాత్మికవేత్తల వేష ధారణలతోను, విద్యార్థులు గోపికలుగా ముస్తాబ య్యారు. గొబ్బెమ్మలను తీర్చిదిద్ది పెద్ద పెద్ద రంగవ ల్లుల మధ్య సంక్రాంతి పొంగలిని పొంగించారు. కోడి పుంజులతో వినోదభరిత వాతావరణం కల్పించారు. సీఈఓ మదనమోహనరావు మాట్లాడుతూ... భవిష్య త్‌లో మన సంస్కృతి.. సంప్రదాయాన్ని మర్చిపోకుం డా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. హెచ్‌ఎం హైమావతి మాట్లాడుతూ... రాబోయే భావి భారత పౌరులందరికీ పండగల విశిష్టతలు తెలియజే స్తున్నామని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యా ర్థులు లలిత కళలు ప్రదర్శించి గాలిపటాలను ఎగుర వేసి ఆనంద సందోహంగా గడిపారు.

విద్యాసంస్థల్లో సంక్రాంతి వేడుకలు



కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ కాలనీలోని రవీంద్ర భారతి పాఠశాలలో గురువారం సంక్రాంతి పండుగ సంబ రాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు ఇందిరా ప్రియదర్శిని సంక్రాంతి పండుగ విశిష్టతను తెలి పారు. అనంతరం విద్యార్థులు అబ్బురపరిచే రంగ వల్లులు వేశారు. హరిదాసు కీర్తనలు వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల ప్రధా నోపాధ్యాయులు చిన్నారులకు భోగి పళ్లు పోసి ఆశీర్వదించారు.

ఘనంగా పీజేఆర్ జయంతి



వివేకానందనగర్ డివిజన్‌లో పీజేఆర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు జేరిపేటి జైపాల్, రఘునందర్‌రెడ్డి



ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న జేరిపేటి జైపాల్



మూసాపేటలో పీజేఆర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న డివిజన్ అధ్యక్షుడు ఎండీ చున్నూ పాషా

దివంగత పి.జనార్దన్‌రెడ్డి (పీజేఆర్) జయంతిని గురువారం కూకట్‌పల్లి జోన్ పరిధిలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీజేఆర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్మికుల పక్షపాతిగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ స్వపక్షం అయినా, విపక్షం అయినా ప్రభుత్వంతో కూడా పోరాటం చేసిన ప్రజా నాయకుడు పీజేఆర్ అని కాంగ్రెస్ నేతలు కొనియాడారు. వేలాది మందికి నగరంలో ప్రభుత్వం నుంచి పట్టాలిప్పించిన ఘనత ఆయనదేనన్నారు.

– కూకట్‌పల్లి జోన్ బృందం



మోతీనగర్ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ బి-బ్లాక్ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్



బాలానగర్‌లో పీజేఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గొట్టిముక్కల వెంగళరావు



భాగ్యనగర్‌కాలనీలో పీజేఆర్ జయంతి వేడుకలు

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912225462
9705444132